క్లుప్తంగా

నేడు మంత్రి రోజా పర్యటన

నగరి: మంత్రి ఆర్కే రోజా మంగళవారం పలు కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. ఉదయం 9.30 గంటలకు తిరుపతి మహతి ఆడిటోరియంలో జరిగే ఉపాధ్యాయ దినోత్సవంలో ఆమె పాల్గొంటారు. పగలు 12 గంటలకు పుత్తూరు పట్టణంలో గ్రామదేవత శ్రీఆరేటమ్మ ఆలయ బ్రహ్మోత్సవాల్లో పాల్గొంటారు. మధ్యాహ్నం 2 గంటలకు నగరి పట్టణంలోని కస్తూరి మహల్ కల్యాణ మండపంలో జరిగే ఉపాధ్యాయ దినోత్సవంలో పాల్గొంటారు. అనంతరం నింద్ర సీఎల్ఆర్సీ భవనంలో నూతన పెన్షన్లను పంపిణీ చేస్తారు.

భక్తులకు అన్నదానం


అన్నప్రసాదాలు స్వీకరిస్తున్న భక్తులు

నగరి: మండలంలోని బుగ్గఅగ్రహారంలో టీటీడీ అనుబంధంగా ఉన్న అన్నపూర్ణాసమేత కాశీవిశ్వేశ్వర ఆలయంలో సోమవారం దాతలు భక్తులకు అన్నదానం చేశారు. ఆలయానికి దర్శనానికి విచ్చేసిన భక్తులకు తిరుపతి తుమ్మలగుంటకు చెందిన ప్రత్యూష అనే దాత ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు అన్నదానం చేశారు. ఆలయంలో అన్నదానం చేయదలచిన వారు ముందురోజు పేరు నమోదు చేసుకోవాలని టెంపుల్ ఇన్‌స్పెక్టర్ గుణశేఖర్ తెలిపారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, అర్చకులు పాల్గొన్నారు.

విద్యా సామగ్రి వితరణ


విద్యాసామగ్రి అందిస్తున్న దాతలు

విజయపురం (నగరి): మండలంలోని ఆలపాకం ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు చంద్రయ్య, రిటైర్డ్ ఉపాధ్యాయుడు దొరస్వామి సోమవారం విద్యాసామగ్రి అందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తిరుమలేష్ చేతుల మీదుగా విద్యార్థులకు నోటుపుస్తకం, పెన్నులు, పెన్సిళ్లు అందించారు. ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు ఏటా తమవంతు సాయంగా విద్యాసామగ్రి అందిస్తున్న దాతలను ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు భాగ్యరాజ్, వంశీప్రియ, వసుమతి పాల్గొన్నారు.

ఇన్‌చార్జ్ తహసీల్దార్‌గా రవికుమార్



వెదురుకుప్పం: మండల ఇన్‌చార్జ్ తహసీల్దార్‌గా రవికుమార్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ తహసీల్దార్‌గా పనిచేస్తున్న లక్ష్మీనారాయణ సెలవుపై వెళ్లారు. దీంతో జిల్లా అధికారులు కార్వేటినగరం తహసీల్దార్ రవికుమార్‌కు ఇన్‌చార్జ్ బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా ఆయనను జెడ్పీటీసీ సభ్యుడు సుకుమార్, ఏఎంసీ మాజీ ఉపాధ్యక్షుడు రామయ్య, పాతగుంట మాజీ సర్పంచ్ గోవిందస్, రెవెన్యూ సిబ్బంది వేర్వేరుగా సన్మానించారు.

గృహ సారథులకు అండగా బీమా


మాట్లాడుతున్న సుబ్రమణ్యం

వెదురుకుప్పం: ప్రభుత్వం కల్పిస్తున్న బీమాను గృహసారథులు సద్వినియోగం చేసుకోవాలని గృహసారథుల మండల ఇన్‌చార్జ్ సుబ్రమణ్యం అన్నారు. సోమవారం తిరుమలయ్యపల్లె గ్రామ సచివాలయంలో గృహసారథులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గృహసారథులకు అండగా నిలవాలన్న ఉద్దేశంతో బీమా సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. ప్రతిఒక్కరూ దీన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు విజయశేఖర్ రెడ్డి, వెంకటేశ్ పాల్గొన్నారు.

ధరలు తగ్గించాలని వినతి


తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న సీపీఎం నాయకులు

పుత్తూరు రూరల్: పెరిగిన పెట్రోల్, డీజిల్ వంటి నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలంటూ సోమవారం తహసీల్దార్ కార్యాలయం వద్ద సీపీఎం పార్టీ నాయకులు ధర్నా నిర్వహించారు. ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మురళి మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం కార్పొరేట్ దిగ్గజ సంస్థలైన అదానీ, అంబానీలకు దేశ సంపదను దోచి పెడుతున్నారని ఆరోపించారు. పేదలకు ఇళ్ల పట్టాలు అందజేయాలని, పెంచిన ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు తహసీల్దార్ పరమేశ్వరస్వామికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీపీఎం పార్టీ నాయకులు వెంకటేష్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.



జీరకుప్పం వద్ద ఏర్పాటు చేస్తున్న దారి


గుండ్రాజుకుప్పం ఆదిఆంధ్రవాడకు ఏర్పాటు చేసిన దారి

అర్ధశతాబ్దపు సమస్య పరిష్కారం

- మంత్రి రోజా చొరవతో జీరకుప్పం గ్రామానికి దారి ఏర్పాటు

నగరి: ప్రజల పక్షాన నిలబడి పాలించే నాయకులు ఉంటే సమస్యలకు ఎప్పటికప్పుడు పరిష్కార మార్గం ఉంటుందని ప్రస్తుత పాలనలో నిరూపణ అవుతోంది. ఇటీవల కురిసిన వర్షాలకు మండలంలోని బీరకుప్పం గ్రామానికి వెళ్లే ప్రధాన మార్గం కొట్టుకుపోవడంతో రాకపోకలకు ఇబ్బందికరంగా మారింది. సమస్య తెలిసిన వెంటనే స్పందించిన మంత్రి సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వడంతో యుద్ధప్రాతిపదికన మార్గం సుగుమమైంది. గ్రామానికి వెనువెంటనే దారి ఏర్పాటు చేయించిన మంత్రి రోజాకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే మండలంలోని గుండ్రాజకుప్పం ఆదిఆంధ్రవాడ గ్రామానికి అర్ధ శతాబ్ద కాలంగా ఉన్న దారి సమస్య మంత్రి ఆర్కే రోజా చొరవతో పరిష్కారమైంది. ఆది ఆంధ్రవాడకు సరైన దారి లేకపోవడంతో పొలాల మధ్య గట్లే దారి. 74 కుటుంబాలకు చెందిన సుమారు 300 మంది దారి సమస్యతో ఇబ్బంది పడేవారు. 28 మందికి పేదలందరికీ ఇళ్లు పథకంలో ఇళ్లు మంజూరు చేసినా దారి లేకపోవడంతో నిర్మాణాలు చేపట్టలేని పరిస్థితి. దారి ఏర్పాటు చేయాలని మంత్రి రోజా అధికారులతో చర్చించారు. అయితే దారి ఏర్పాటుకు పట్టా భూములు అవసరం కావడంతో మంత్రి సోదరుడు రామ్ ప్రసాద్ రెడ్డి దారి అవసరాన్ని రైతులకు వివరించి వారి నుంచి 12 అడుగుల వెడల్పు, 150 అడుగుల వెడల్పుతో ఉన్న స్థలాన్ని ఉచితంగా ఇప్పించడంలో సఫలీకృతులయ్యారు. దీంతో సుమారు 50 ఏళ్లుగా ఉన్న సమస్యకు తెరపడింది. దారి ఏర్పాటు కావడంతో ప్రస్తుతం గ్రామస్తులు యథేచ్ఛగా ఈ దారిలో వెళ్తున్నారు. మంచి చేసిన మంత్రి రోజాను జీవితాంతం తాము గుర్తుంచుకుంటామని వారు చెబుతున్నారు.


వర్షానికి బీటలు వారిన బీరకుప్పం రోడ్డు


మంత్రి రోజా చొరవతో ప్రస్తుతం రాకపోకలకు వీలుగా మారిన బీరకుప్పం రోడ్డు

ఒకే రోజు పరిష్కారం..

బీరకుప్పం గ్రామానికి వెళ్లే దారి సమస్య సోమవారమే పరిష్కారమైంది. దాదాపు అర్ధశతాబ్దం పాటు పరిష్కారానికి నోచుకోని సమస్య ఒక్క రోజులోనే పరిష్కారం కావడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

నేడు ఆరేటమ్మ ఆలయంలో బ్రహ్మోత్సవం

పుత్తూరు రూరల్: గ్రామదేవత శ్రీఆరేటమ్మ ఆలయ బ్రహ్మోత్సవం మంగళవారం వైభవంగా నిర్వహించనున్నారు. ఏటా గంగ జాతరకు ముందు మంగళవారం ఆరేటమ్మ బ్రహ్మోత్సవం నిర్వహించడం ఆనవాయితీ. ఉదయం 5 గంటల నుంచి 10 గంటల వరకు అమ్మవారికి భక్తుల స్వహస్తాలతో పాలాభిషేకం నిర్వహిస్తారు. అనంతరం అమ్మవారిని పట్టు పీతాంబరాలు, విశేష సర్ణాభరణాలు, సుగంధ పరిమళభరిత పుష్పమాలికలతో సుందరంగా అలంకరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పిస్తారు. మధ్యాహ్నం 12 గంటలకు అన్నదానం కార్యక్రమం ఉంటుంది. సాయంత్రం 5 గంటలకు అమ్మవారి ఉత్సవమూర్తిని పట్టు పీతాంబరాలు విశేష స్వర్ణాభరణాలతో అలంకరించి మంగళవాయిద్యాలు బాణసంచా నడుమ పట్టణ పుర వీధుల్లో ఊరేగిస్తారు. ఆలయాన్ని విద్యుత్ దీపాలంకరణలతో సుందరంగా అలంకరించారు. కార్యక్రమాలను ఆలయ కమిటీ చైర్మన్ కె.మనోహర్‌రెడ్డి పర్యవేక్షిస్తున్నారు. అమ్మవారి బ్రహ్మోత్సవాల్లో ముఖ్య అతిథిగా పర్యాటక శాఖ మంత్రి ఆర్కే రోజా పాల్గొంటారని ఆలయ చైర్మన్ మనోహర్‌రెడ్డి తెలిపారు. ఉదయం 11 గంటలకు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని చెప్పారు.


పుత్తూరు గ్రామ దేవత ఆరేటమ్మ ఆలయం


ఆలయం వద్ద బ్రహ్మోత్సవ ఏర్పాట్లు

మధ్యాహ్న భోజనం తనిఖీ


జగనన్న గోరుముద్దను పథకంలో చేసిన భోజనాన్ని రుచి చేస్తున్న ప్రేమ్‌రాజ్‌కుమార్

పాలసముద్రం: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు జగనన్న గోరుముద్ద పథకంలో భాగంగా అందిస్తున్న మధ్యాహ్న భోజనం తయారీలో తాజా కూరగాయలు, అయోడిన్ ఉప్పు వాడాలని ఎంపీడీఓ ప్రేమ్‌రాజ్ కుమార్ తెలిపారు. సోమవారం పాలసముద్రం ప్రాథమికోన్న పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని ఆమె పరిశీలించారు. అనంతరం భోజన నిర్వాహకులతో ఎంపీడీఓ ప్రేమ్‌రాజ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం జగనన్న గోరుముద్ద పథకంలో అందిస్తున్న మధ్యాహ్న భోజనంలో మార్పు తీసుకొచ్చిందన్నారు. తాజా కూరగాయలు ఉండాలని హెచ్చరించారు. కూరగాయలు, నిత్యావసరాలు పెరిగిన నేపథ్యంలో ప్రభుత్వం ఏజెన్సీలకు బిల్లులు పెంచిందని, అందువల్ల భోజనం నాణ్యతగా చేయాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు చేసిన భోజనాన్ని రుచి చేశారు.

కొండమల్లీశ్వరుడికి ప్రత్యేక పూజలు


ప్రత్యేక అలంకరణలో స్వామివారు

వెదురుకుప్పం: మండలంలోని డీఆర్ఎస్‌కండ్రిగ సమీపంలో అరుణగిరిపై ఉన్న జ్ఞాన ప్రసూనాంబ సమేత కొండమల్లీశ్వర స్వామి ఆలయంలో సోమవారం స్వామివారికి ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేకువజామున సుప్రభాత సేవతో స్వామివారిని మేల్కొలిపి ధూపదీప నైవేద్యాలు సమర్పించారు. అనంతరం కొండమల్లీశునికి పాలాభిషేకం చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు ఆధ్వర్యంలో స్వామివారిని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేసి భక్తి ప్రపత్తులతో పూజలు చేశారు. భక్తులకు దర్శనభాగ్యం కల్పించి తీర్థప్రసాదాలు పంచి పెట్టారు. ఇందులో భాగంగా ఆలయ ఆవరణలో ఉన్న పంచముఖ ఆంజనేయ స్వామికి పూజలు చేశారు. ఆలయ ఆవరణలో చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

పీఆర్‌మంగళం ఉపసర్పంచ్‌గా మంజుల


ఉపసర్పంచ్ మంజులను సన్మానిస్తున్న నాయకులు

పుత్తూరు రూరల్: పరమేశ్వరమంగళం గ్రామ ఉప సర్పంచ్‌గా వైఎస్సార్‌సీపీ మద్దతుదారురాలు ఏఎస్ మంజుల ఎన్నికయ్యారు. సోమవారం గ్రామ సచివాలయంలో నిర్వహించిన ఉపసర్పంచ్ ఎన్నికల్లో 5వ వార్డు సభ్యురాలైన మంజుల ఉప సర్పంచ్‌గా ఎన్నికైనట్లు రిటర్నింగ్ అధికారి (స్టేజ్–2) సి.వేణయ్య ప్రకటించారు. మొత్తం 11 మంది వార్డు మెంబర్లలో మంజులకు సర్పంచ్‌తో కలిపి ఆరుగురు చేతులెత్తి మద్దతు తెలిపినట్లు చెప్పారు. దీంతో పరమేశ్వరమంగళంలో వైఎస్సార్‌సీపీ శ్రేణులు ఉపసర్పంచ్ మంజులను ఘనంగా సన్మానించి, సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ మల్లిక, వార్డు మెంబర్లు సరిత, ఉమాపతి, ఉమామహేశ్వరి, కమలమ్మ, ఏఎంసీ చైర్మన్ భాస్కర్‌యాదవ్, నేసనూరు సర్పంచ్ గోవిందస్వామి, నాయకులు లక్ష్మణమూర్తి, దాసు, వినోద్, రంజిత్, జయపాల్, రాంబత్తయ్య పాల్గొన్నారు.

నెట్టేరి ఉప సర్పంచ్‌గా మోహన్‌బాబు



నింద్ర: మండలంలోని నెట్టేరి గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ స్థానం ఏకగ్రీవం అయినట్లు ఎన్నికల అధికారి శ్రీధర్‌రాజు తెలిపారు. సోమవారం పంచాయతీ కార్యాలయంలో ఉప సర్పంచ్ ఎన్నిక జరిగిందన్నారు. వార్డు సభ్యులంతా ఉప సర్పంచ్‌గా పి.మోహన్ బాబుకు మద్దతు తెలపడంతో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని చెప్పారు.

సత్రవాడలో 50 మందికి కొత్త పెన్షన్లు


నూతన పెన్షన్లు అందుకున్న లబ్ధిదారులతో పార్టీ నాయకులు

నగరి: మున్సిపల్ పరిధిలోని సత్రవాడలో 50 మందికి నూతన పెన్షన్లు మంజూరయ్యాయి. సోమవారం పెన్షన్లను స్థానిక ప్రజాప్రతినిధుల సమక్షంలో సచివాలయ సిబ్బంది వలంటీర్లు లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మొదలియార్ కార్పొరేషన్ డైరెక్టర్ బాలకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వం నిరంతరం ప్రజాసేవలోనే కొనసాగుతోందన్నారు. ఎప్పటికప్పుడు లబ్ధిదారులను గుర్తిస్తూ, ఏదైనా పొరపాటు చేత ఆగిపోయిన వారికి వాటిని సరిచేసి ఇస్తూ పెన్షన్లను అందిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ బాలన్, జిల్లా నేత అనుబంధ సంఘం అధ్యక్షుడు కన్నాయిరం, వైఎస్సార్‌సీపీ నాయకులు అయ్యప్ప, జగన్, కేశవన్ తదితరులు పాల్గొన్నారు.

ముక్కంటి సేవలో ప్రముఖులు

శ్రీకాళహస్తి: జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని సోమవారం టీటీడీ బోర్డు సభ్యుడు పొన్నాడ వెంకట సతీష్‌కుమార్, ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం దర్శించుకున్నారు. ఆలయ దక్షిణ గోపురం వద్ద అధికారులు వారికి స్వాగతం పలికారు. దర్శనానంతరం గురుదక్షిణామూర్తి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం పలికారు. స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ అధికారులు హరియాదవవ్, నాగభూషణం నాయక్ పాల్గొన్నారు.

అవకాశాలను అందిపుచ్చుకోండి

- ప్రభుత్వ డిగ్రీకళాశాల ప్రిన్సిపల్ వేణుగోపాల్


మాట్లాడుతున్న ప్రిన్సిపల్ వేణుగోపాల్

నగరి: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అత్యున్నత సదుపాయాలు ఉన్నాయని, వాటిని అందిపుచ్చుకుని విద్యార్థులు బాగా రాణించాలని ప్రభుత్వ డిగ్రీకళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వేణుగోపాల్ అన్నారు. గత నెల 8వ తేదీ నుంచి ఈ నెల 2వ తేదీ వరకు 21 రోజుల పాటు విద్యార్థులకు నిర్వహించిన ప్రేరణ కార్యక్రమ ముగింపు సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాలలో ఉన్న సౌకర్యాలు, ప్రత్యేకతలు, సంస్థ ప్రవర్తనా నియమావళి గురించి వివరించారు. ఉన్నత విద్యాసంస్థల్లో ఎన్ఈపీ 2020 లక్ష్యాలు, యూజీ స్థాయిలో యూజీసీ కొత్త కరిక్యులర్ ఫ్రేమ్ వర్క్, సౌకర్యవంతమైన ఎంపిక ఆధారిత క్రెడిట్ సిస్టమ్‌ను విద్యార్థులకు వివరించారు. వివిధ సెమిస్టర్లలో అందించే మల్టీ–డిసిప్లినరీ కోర్సులు, నైపుణ్యం పెంపొందించే కోర్సుల గురించి, కమ్యూనిటీ సర్వీస్ ప్రాజెక్టులు, స్వల్పకాలిక, సెమిస్టర్ ఇంటర్న్‌షిప్ గురించి విశదీకరించారు. కళాశాల స్థాయిలోని జేకేసీ, కెరీర్ గైడెన్స్ విభాగాలపై అవగాహన కల్పించారు. విద్యార్థుల అభ్యాసాన్ని మెరుగుపరచడానికి ఆన్‌లైన్ కోర్సులను అందించే వివిధ ఆన్‌లైన్ ప్లాట్‌ఫాంల గురించి అవగాహన కల్పించారు. భారత ప్రభుత్వం ద్వారా నిర్వహించబడుతున్న ఆన్‌లైన్ పోర్టల్ అయిన 'స్వయం' గురించి వివరించారు. ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్, డబ్ల్యూఈసీ, ఎకో క్లబ్ సంస్థల గురించి, బోధన, అభ్యాసంలో ఈ–లెర్నింగ్, ఐసీటీ సాధనాల పాత్రను తెలియజేశారు. కళాశాలలో విద్యార్థుల ప్రయోజనం కోసం అందుబాటులో ఉన్న డిజిటల్ కార్యక్రమాలు, మౌలిక సదుపాయాలను స్పష్టం చేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అభాగ్యులకు అండగా ప్రభుత్వం


లబ్ధిదారులకు పింఛను అందజేస్తున్న పద్మనాభరెడ్డి

వెదురుకుప్పం: అభాగ్యులకు అండగా జగనన్న ప్రభుత్వం నిలుస్తోందని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పద్మనాభరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని ఆళ్లమడుగు గ్రామ సచివాలయంలో వైఎస్సార్ పెన్షన్ కానుక కింద కొత్తగా మంజూరైన పింఛన్లను ఆయన లబ్ధిదారులకు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వృద్ధులను, అభాగ్యులను అన్నివిధాలా ఆదుకుంటోందని తెలిపారు. వృద్ధాప్యంలో పింఛను ఇచ్చి భరోసా కల్పిస్తున్నామని అన్నారు. ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను ఇప్పటికే సీఎం జగనన్న అమలు చేసి అందరికీ బాసటగా నిలుస్తున్నారని కొనియాడారు. సంక్షేమ పథకాలతో పేదల ఆర్థిక స్థితిగతులను ఘనత సీఎం జగనన్నదే అని అన్నారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ లోకనాథరెడ్డి, ఎంపీటీసీ మాజీ సభ్యుడు ధనుంజయరెడ్డి, రెడ్డి సంఘం అధ్యక్షుడు దేవరాజారెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

లక్ష్మీ సేవలు ఎనలేనవి


పంచాయతీ కార్యదర్శి లక్ష్మీని సన్మానిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

కార్వేటినగరం: పంచాయతీ కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి లక్ష్మీ ప్రజలకు ఎనలేని సేవలు అందించారని సర్పంచ్ నవీన అన్నారు. బదిలీపై వెళ్లిన పంచాయతీ కార్యదర్శి(డీడీఓ) లక్ష్మీని గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు సోమవారం శాలువలు, గజమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించడంలో ఎనలేని సేవలు అందించి, గ్రామస్తుల అభిమానాలను చూరగొన్నారని కొనియాడారు. నిజాయితీ పని చేసే అధికారులు ఉన్న కార్యాలయాల్లో ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందుతాయని తెలిపారు. అనంతరం ముక్కరవానిపల్లి సర్పంచ్ లోకనాథనాయుడు మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శిగా లక్ష్మీ గ్రామాన్ని అన్నివిధాలా అభివృద్ధికి కృషి చేశారన్నారు. అనంతరం వైస్ ఎంపీపీ కార్తీక్‌రెడ్డి, ధనశేఖర్, మాజీ సర్పంచ్ రాజగోపాల్‌రెడ్డి ఈ సందర్భంగా పంచాయతీ కారదర్శి లక్ష్మీని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వంశీరెడ్డి, ధర్మయ్య మండడి, అర్జునయ్య, ఈఓపీఆర్డీ లక్ష్మిపతి, కార్యదర్శులు జయప్రకాష్, వాసు పాల్గొన్నారు.

ద్రౌపదీదేవి కోవిల్‌కార్లకు సన్మానం


కోవిల్‌కార్లను సత్కరిస్తున్న నాయీబ్రాహ్మణ సంఘం సభ్యులు

పుత్తూరు రూరల్: శ్రీద్రౌపదీదేవి సమేత శ్రీధర్మరాజస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించిన ఆలయ కోవిల్‌కార్లను స్థానిక నాయీబ్రాహ్మణ సంఘం సభ్యులు సోమవారం ఘనంగా సత్కరించారు. కోవిల్‌కార్లు సాళ్వాకం ఏలుమలై మొదలి, సాళ్వాకం పళనిమొదలి, సాళ్వాకం గోపిమొదలి, సాళ్వాకం పెరుమాళ్‌మొదలి, సాళ్వాకం కుప్పుస్వామిమొదలితో పాటు ఆలయ కమిటీ చైర్మన్ లారీమోహన్, పూజారి మోహన్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నాయీ బ్రాహ్మణ సంఘం సభ్యులు సుబ్రమణ్యం, పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.

టీచర్లకు జిల్లాస్థాయి అవార్డులు


సుబ్రమణ్యం ఆచారి, వెంకటరమణకుమార్, నరసింహులు, సాజద్

పుత్తూరు రూరల్: తిరుపతి జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా పుత్తూరుకు చెందిన నలుగురు ఉపాధ్యాయులు ఎంపికైనట్లు ఎంఈఓ తిరుమలరాజు తెలిపారు. సోమవారం సాయంత్రం ప్రభుత్వం విడుదల చేసిన జిల్లాస్థాయి అవార్డు గ్రహీతల్లో పుత్తూరు ఎంపీయూపీ మెయిన్ స్కూల్‌కు చెందిన పి.సుబ్రమణ్యం ఆచారి(మ్యాథ్స్), గేటుపుత్తూరు జెడ్పీహెచ్ఎస్ సీ.హెచ్.వెంకటరమణకుమార్(హిందీ), గొల్లపల్లి జెడ్పీహెచ్ఎస్ ఏ.నరసింహులు(తెలుగు), కుందిమాకులగుంట ఏపీపీఎస్‌కు చెందిన ఎం.సాజద్ అలీఖాన్(ఎస్‌జీటీ) జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైనట్లు చెప్పారు. ఎంపికైన ఉపాధ్యాయులకు మంగళవారం తిరుపతి మహతి ఆడిటోరియంలో పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో అవార్డులు అందజేస్తారని వెల్లడించారు.

అంటు వ్యాధులపై అవగాహన


మందులు అందజేస్తున్న ఆరోగ్య సిబ్బంది

వెదురుకుప్పం: ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నందున అంటువ్యాధులు సోకే అవకాశం ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏఎస్ఎం ఎర్రసానమ్మ అన్నారు. సోమవారం మండలంలోని సీఆర్‌కండ్రిగ గ్రామంలో వైద్యశిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం ద్వారా వ్యాధులు రాకుండా నియంత్రించవచ్చన్నారు. అనంతరం రక్త పరీక్షలు చేసి మందులు అందజేశారు. కార్యక్రమంలో ఆశా వర్కర్ గీత, స్థానికులు పాల్గొన్నారు.

నిందితులను అరెస్టు చేయండి

సత్యవేడు: మండలంలోని రాచపాళెం దళితవాడకు చెందిన మన్నార్ కుమార్ మృతికి కారకులైన నిందితుల్ని శ్రీసిటీ పోలీసులు వెంటనే అరెస్టు చేయాలని ప్రజా సంఘాలు, దళిత ఐక్యవేదిక సంఘం నాయకులు కోరారు. సోమవారం సీపీఎం, సీపీఐ వ్యవసాయ కార్మిక సంఘం నాయకుల ఆధ్వర్యంలో రెవెన్యూ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టారు. నాయకులు మాట్లాడుతూ 2023 ఫిబ్రవరి 27వ తేదీన ఆరుగురిని చంపేందుకు ప్రయత్నించారని మృతుడి భార్య శ్రీసిటీ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారన్నారు. అయినా నిందితులను ఆరు నెలలుగా అరెస్టు చేయలేదన్నారు. కార్యక్రమంలో సీపీఎం డివిజన్ కార్యదర్శి చిన్నిరాజ్, కుల వివక్ష సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దేశాండీ, సీపీఎం జిలా కార్యాదర్శి వందవాసి నాగరాజు, డివిజన్ ఇన్‌చార్జి దాసరి జనార్దన్, రమేష్, అరుణాచలం పాల్గొన్నారు.

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE CUM JUDICIAL FIRST CLASS MAGISTRATE: PUTTUR
O.S. No.: 205/2022

BETWEEN:
1. B. Gayatri and others ...Plaintiffs
And:
1. R. Kumari and others ...Defendants

SUMMONS TO DEFENDANT No.4

B.R. Lokesh, S/o B. Rajendra Naidu, residing at Krishna Raja Kuppam Village, Baljakandriga Post, Palasamudram Mandal, Chittoor District.

The plaintiff filed a suit against you and others for declaration of title. The above suit is posted for your appearance before this Hon'ble court on 18.09.2023 in person or through your advocate at about 10:30 am, and file your objection if any otherwise the matter will be decided Ex-Party.

Date of hearing: 18.09.2023

B. RAVEENDRA, B.Sc., B.L.
U.S. RAYUDU, M.Sc., B.L. P.G.
VENKATESH, B.Sc., B.L.,
U.S. PRAZWAL, M.B.A., LL.M.,
A. DEEPAK, M.B.A., LL.B.,
Advocates/ Puttur.